క్లుప్తంగా

వైద్య కళాశాల మంజూరు చేయాలి

రంపచోడవరం: మండలంలోని పెద్దకొండ గ్రామాలో శనివారం జరిగిన ఆత్మీయ కలయిక కార్యక్రమం జరిగింది. జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి(జెఏఎస్ఎస్) కన్వీనర్ కారం సీతా రామన్నదొర(ఢిల్లీబాబు) మాట్లాడుతూ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం కింద ప్రభుత్వ వైద్య కళాశాల మంజూరు చేయాలన్నారు. ఆదివాసీలు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



శ్రీనివాస్‌పడాల్ కటుంబానికి ఆర్థిక సాయమందిస్తున్న ఉపాధ్యాయులు

ముంచంగిపుట్టు: మండలంలోని బల్లుగూడ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన మఠం శ్రీనివాస్‌పడాల్ కుటుంబానికి గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులు భగత్‌రామ్, రామకృష్ణ, నీలాంబరం, నాగేశ్వరరావు, రామలింగం తదితరులు ఆర్థిక సాయమందించారు. సంఘం తరఫున రూ.20వేలు అందించారు. ప్రభుత్వం తరఫున వచ్చే రాయితీలు అందేలా సంఘం తరఫున కృషి చేస్తామని మృతుడి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్ మృతికి సంతాపం



జవహర్‌లాల్(ఫైల్)

పెదబయలు: మండలంలోని పర్రెడ గ్రామ సచివాలయం సర్వేయర్ మండి జవహర్‌లాల్(35) అనారోగ్యంతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరారని, రెండు కిడ్నీలు దెబ్బతిని మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. జవహర్ మృతికి గ్రామ సచివాలయం ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు సంతాపం తెలిపారు.

కొర్రాలో వైద్య శిబిరం



ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: కొర్రా గ్రామంలో శనివారం కల్వరి బాప్టిస్టు ట్రస్టు చారిటబుల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రారంభించారు. శిబిరంలో సుమారు 210 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, సింహాచలం, కృష్ణారావు, శ్రీరాములు, సర్పంచ్‌లు నాగేశ్వరరావు ,చిరంజీవి, గణపతి, శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిబి సార్రు తదితరులు పాల్గొన్నారు.

కన్నంపాలెంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: కన్నంపాలెంలో అభయాంజనేయ స్వామి నిలువెత్తు విగ్రహాన్ని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పండితుల వేదమంత్రాలతో హోమం, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యారావు, నెహ్రూ, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



కొర్రాలో గ్రామస్తులకు ప్రభుత్వ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



కొమరవరంలోని గ్రామస్తులతో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, నాయకులు

- డుంబ్రిగుడ, రంపచోడవరం ప్రాంతాల్లో 'గడప గడపకు' విశేష స్పందన
- గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యేలు చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మి

డుంబ్రిగుడ: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్టు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కొర్రా పంచాయతీ బొర్రాపల్లెం, కొర్రా, మామిడివలస గ్రామాల్లో ఎమ్మెల్యే పాల్గుణ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 256 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి యోగ క్షేమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

అర్హులందరికీ పథకాలు అందజేయాలి: అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మన్య ప్రాంతాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. గ్రామాల్లో తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రతి గిరిజన ప్రజలకు అవగాహన కల్పించి అందరికి అందేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పథకాల అమలులో అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం చేసినా, వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, లలిత, ఎంపీటీసీ సభ్యురాలు జి.విజయ, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, సర్పంచ్‌లు నాగేశ్వరరావు, వెంకటరావు, సుబ్బారావు, ఉప సర్పంచ్ జగ్గునాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సార్రు, నాయకులు సింహాచలం, శాంతి, కృష్ణారావు, శ్రీరాములు, గణపతి, బాలరాజు, శ్రావణ్, మల్లేష్, లింగు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రంపచోడవరం: ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలో గోపవరం, ఈతలపాడు, కొమరవరం గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానికుల నుంచి విశేష ఆదరణ లభించింది. ఆయా గ్రామాల్లో 230 గడపలను ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి అప్యాయంగా పలకరించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేశారన్నారు. మన్య ప్రాంతాభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నారన్నారు. పారదర్శంగా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని చెప్పారు. పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు తక్షణమే పరిష్కరించారు. గ్రామాల్లో పర్యటించినపుడు ప్రజలు చూపుతున్న ఆదరణ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పాలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకున్నారని, అందుకు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతతో ఉన్నారని స్పష్టం చేశారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పండా కుమారి, సర్పంచ్‌లు ఎం.ఆనంద్‌రెడ్డి, ఎం.బొజ్జియ్య, వి.ప్రసాద్, కె.రమేష్‌బాబుదొర, పార్టీ కన్వీనర్ జె.రామన్నదొర, ఎంపీటీసీ సభ్యుడు కె.వంశీ, ఏఎంసీ చైర్మన్ డొక్కులూరి రత్నరాజు, నాయకులు సత్యనారాయణ రెడ్డి, పి.నాగన్నదొర, చితుకులయ్యరెడ్డి, ఎస్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సోషల్ ఆడిట్



వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

కొయ్యూరు: మండలంలో ఉపాధి హామీ పనులపై సామాజిక ఆడిట్‌ను వేగవంతంగా నిర్వహిస్తున్నారు. పంచాయతీల వారీగా జనాభాతో పాటు చేసిన పనుల ఆధారంగా ఆడిట్‌ను వారం నుంచి పది రోజుల వరకు కొనసాగుతుంది. చిట్టింపాడు పంచాయతీ గోపవరంలో శనివారం ఆడిట్‌ను నిర్వహించారు. డొనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు, సర్పంచ్ నేమాని నూకాలమ్మ, ఉప సర్పంచ్ పాడి ధారలక్ష్మి పాల్గొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు, వేతనదారుల వివరాలను సోషల్ ఆడిట్ అధికారి నర్సింగరావు అడిగి తెలుసుకొని, ఆయా వివరాలను నమోదు చేసుకున్నారు.

చెట్టు పైనుంచి జారి పడి వ్యక్తి మృతి

గంగవరం : తాటికల్లు తీయడానికి తాడిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారి పడి వ్యక్తి మృతి చెందిన సంఘట గంగవరం మండలం పంద్రప్రోలు గ్రామంలో శనివారం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక అడిషినల్ ఎస్సై అడిషనల్ ఎస్సై జేబిఆర్ రెడ్డి విలేకర్లకు తెలిపారు. పంద్రప్రోలు గ్రామానికి చెందిన మద్దేటి శరభరెడ్డి (60) అనే వ్యక్తి తాటి కల్లు గీయాడిని తాటిచెట్టు ఎక్కగా మోకు తెగి పోవడంతో చెట్టు నుండి పడి మృతి చెందినట్లు అడిషనల్ ఏస్సై తెలిపారు. సంఘటనా స్థలాన్ని అడిషనల్ ఎస్సై జేబిఆర్ రెడ్డి , ఏఎస్సై రజాక్ పరిశీలించి పంచానామా నిర్వహించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడిషనల్ ఎస్సై రెడ్డి వివరించారు.

పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలి



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు గాసి

అరకులోయ రూరల్: పార్టీ శ్రేణులంతా సమష్టిగా పనిచేయాలని, గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరుపై అవగాహన కల్పించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొర్రా గాసి అన్నారు. మండల కేంద్రంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు పార్టీ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు గ్రామాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా బాధ్యత తీసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గృహ సారథుల మండల కన్వీనర్ పట్టాసి సంపత్‌కుమార్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్ (శ్రీను), నాయకులు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై అవగాహన



మాట్లాడుతున్న ఏవో మోహన్‌రావు

ముంచంగిపుట్టు: గిరిజన రైతులు చిరు ధాన్యాల సాగుపై దృష్టిసారించాలని మండల వ్యవసాయశాఖ అధికారి పి.మోహన్‌రావు అన్నారు. మండల కేంద్రంలో వ్యవసాయశాఖ కార్యాలయంలో గిరిజన రైతులతో చిరు ధాన్యాల పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 5500 ఎకరాల్లో చిరుధాన్యాలు సాగులో ఉన్నట్టు చెప్పారు. ప్రతి పంచాయతీ, గ్రామాల్లో 250 ఎకరాలకు ఒక క్లస్టర్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చిరుధాన్యాల సాగు విస్తరణ పెంచుకోవాలన్నారు. ప్రతి గిరిజన రైతు చిరుధాన్యాల సాగు వల్ల ఆర్థికంగా ఎదగాలన్నారు. సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పాడేరు రూరల్: పాడేరు ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజా సంఘా ఐక్య వేదిక కన్వీనర్ కె.రాధాకృష్ణ, కో-కన్వీనర్ ప్రభుదాస్ అన్నారు. వారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు. చిన్నారావు, నరేష్, లతకుమారి. స్వరూప, నారాయణ, అరుణలత, కృష్ణవేణి, పుష్ప, చంద్రకళ, లక్ష్మయ్య, భవానీ పాల్గొన్నారు.

ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు మాతృమూర్తికి నివాళులు



నివాళులర్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ



బుల్లిబాబును ఓదార్చుతున్న అరకు ఎంపీ మాధవి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ నర్సింగరావు

పాడేరు రూరల్ : ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు మాతృమూర్తి సతక కొండమ్మ అంత్యక్రియలు శనివారం నిర్వహించారు. బుల్లిబాబు తల్లి కొండమ్మ మృతి చెందిన వార్త తెలుసుకున్న అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నర్సింగరావు, ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ, మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు తదితరులు శనివారం సూకురుపుట్టు గ్రామానికి చేరుకొని కొండమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తల్లీ మృతితో వేదనలో ఉన్న బుల్లిబాబును పరామర్శించారు. అనంతరం సూకురుపుట్టు నుంచి డి.గొందూరు వరకు పార్థివదేహాన్ని తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. ఏజెన్సీ 11 మండలాల నుంచి జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ శ్రేణులు హాజరై కొండమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు



మాట్లాడుతున్న ఎంపీపీ రాజుబాబు

హుకుంపేట: గిరిజన గ్రామాలకు రహదారి సమస్యలు తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని ఎంపీపీ కూడా రాజుబాబు అన్నారు. జర్రకొండ, గేదెలపాడు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజురైనట్టు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని, రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తోందన్నారు. మండలంలోని శివారు గ్రామాలైన గెన్నేరుపేట్టు, జర్రకొండ, గేదెలపాడు తదితర గ్రామాల్లో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చొరవతో రహదారులు మంజూరైనట్టు చెప్పారు. గన్నేరుపుట్టు జంక్షన్ నుంచి గేదెలపాడు గ్రామం వరకు రూ.2కోట్లు, గేదెలపాడు నుంచి జర్రకొండ వరకు రూ.3కోట్లు మొత్తం రూ.5కోట్లు వ్యయంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజురైనట్టు చెప్పారు. కొద్దిరోజుల్లో ఆగ్రామాలకు రహదారి మోక్షం లభించనుందన్నారు. వారం రోజుల వ్యవధిలో నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్టు తెలిపారు. మండలంలోని ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతమైన కామయ్యపేట, శోభకోట రోడ్లు కూడా కొద్ది రోజుల్లోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్టు చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రతో ఒరిగేదేమీలేదు



మాట్లాడుతున్న ఎంపీపీ అనూషాదేవి

చింతపల్లి: నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్రతో ఒరిగేదేమీలేదని ఎంపీపీ కోరాబు అనూషాదేవి అన్నారు. ఆమె శనివారం విలేకరులతో మాట్లాడుతూ లోకేష్ యాత్రను అందరూ కామెడీగా చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న సుపరిపాలన దేశానికి ఆదర్శంగా మారిందన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. లోకేష్, పవన్ కల్యాణ్‌లు కలిసి ఎన్ని యాత్రలు చేసినా ప్రయోజనం శూన్యమన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని బుద్ధి చెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మైసమ్మ తల్లి తీర్థం



పోటీల్లో దౌడు తీస్తున్న ఎడ్లు

మాడుగుల రూరల్: మండలంలో కె.జె.పురం-దబ్బకుంట రహదారిలో మైసమ్మ తల్లి తీర్థం శనివారం వైభవంగా జరిగింది. ఆలయ పరిసరాలల్లో జిల్లా స్థాయి ఎడ్ల పరుగులు పోటీలు నిర్వహించారు. 25 ఎడ్ల జతలు పోటీపడ్డాయి. హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో వరుసగా గెలిచిన ఎడ్లబళ్లకు రూ.12 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6వేలు, రూ.4వేలు చొప్పున బహుమతులు ప్రదానం చేశారు. కబడ్డీ, కళ్లగంతలాట పోటీలు నిర్వహించారు. విజయనగరం వారి రేలారే రేలా కార్యక్రమం ఆకట్టుకుంది.

ఘనంగా చంద్రమ్మదొర తీర్థం

మాడుగుల సమితి తొలి అధ్యక్షుడు దొండా చంద్రమ్మదొర తీర్థం శనివారం ఘనంగా నిర్వహించారు. వి.వి.అగ్రహారం జంక్షన్ వద్ద చంద్రమ్మదొర విగ్రహానికి మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు

మాకవరపాలెం: కొండలఅగ్రహారంలో ముగ్గుల పోటీలు ఎంతో ఉత్సాహంగా సాగాయి. గౌరీపరమేశ్వరుల ఉత్సవం సందర్భంగా శనివారం స్థానిక రామాలయం వద్ద ఈ పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలకు ఆదివారం బహుమతులు అందిస్తామని కమిటీ సభ్యులు పోలిరెడ్డి రమణ, ఈశ్వరరావు తెలిపారు. ఇక్కడ గౌరీపరమేశ్వరుల ఉత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. లచ్చన్నపాలెంలో మూడు రోజులపాటు జరిగిన గౌరీపరమేశ్వరుల ఉత్సవం ముగిసింది.

భావనారుషి మహోత్సవాలకు శ్రీకారం



పందిరిరాట వేస్తున్న నిర్వాహకులు

నక్కపల్లి: మండల కేంద్రం నక్కపల్లిలో భావనా రుషి మహోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు శనివారం పందిరి రాట వేశారు. వచ్చే నెల 6న ఈ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. భావనా రుషి పండగ (శూలాల సంబరం) ప్రతి ఏటా మాఘమాసంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. శూలాల సంబరం సందర్భంగా భావనారుషి ఆలయంలో పద్మశాలీలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శూలాలను శరీరానికి గుచ్చుకుని నృత్యాలు చేస్తూ, ప్రభలను నక్కపల్లి వీధుల్లో ఊరేగిస్తారు. ఈ సంబరాన్ని తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాలనుంచి వందలాది మంది తరలివస్తారు. స్వామి అమ్మవార్ల విగ్రహాలను తెల్లవార్లు ఊరేగిస్తూ సంబరం నిర్వహిస్తారు. పందిరి రాట వేసేకార్యక్రమంలో నిర్వాహకులు జి.బంగార్రాజు, మాడేం అప్పలరాజు, కొల్లూరి మహేష్, నాగబాబు, కుమార్, ఎం.అప్పన్న, త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు



పవనగిరి క్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు



వై.రామవరం మండలం వెదురునగరంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు



స్వామి వారికి సమర్పించిన నైవేద్యం

అడ్డతీగల: అడ్డతీగలలోని పవనగిరి క్షేత్రంలో శనివారం రథసప్తమి వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పవనగిరి వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సూర్య నారాయణమూర్తి వాహనమైన అశ్వాలతో కూడిన రథాన్ని కూరగాయలతో తయారుచేసి పుష్పాలు అమర్చి పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

వై.రామవరం: మండలంలోని వెదురునగరంలోని సాయిరాం ఆశ్రమ దేవాలయ ప్రాంగణంలో శనివారం రథ సప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు సాయిరాం గురుస్వామి ఆధ్వర్యంలో పాశుపతి హోమం, రుద్రాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు జరిపారు.

అన్నసమారాధన నిర్వహించారు. అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామానికి చెందిన రేణుకాలమ్మ మహంకాళీ అమ్మవారి దేవాలయ గిరిజన ప్రధాన అర్చకులు ముర్ల రాజారెడ్డి, తదితర వేదపండుతులు, భక్తులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని ఆలయాల్లో రథ సప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్త వాహనాలకు పూజలు చేశారు.

కొయ్యూరు: రథసప్తమి సందర్భంగా ఆలయాల్లో సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కనులపండువగా గౌరీ పరమేశ్వరుల ఉత్సవం



పూజలు చేస్తున్న మంత్రి అమర్‌నాథ్



ఆకట్టుకున్న వేషధారణ

అనకాపల్లి టౌన్: ఉత్తరాంధ్రలో పేరెన్నికగన్న ఉత్సవాల్లో గవరపాలెం గౌరీపరమేశ్వరుల పండగ ఒకటి. శనివారం అంగరంగ వైభవంగా గౌరీపరమేశ్వరుల మహోత్సవం జరిగింది. భక్తులు లక్షల సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. గవరపాలెంలో భారీగా ఏర్పాటు చేసిన విద్యుత్ సెట్టింగ్‌లు, కేరళ, తమిళనాడు, పూణే, తెలంగాణతోపాటు మన రాష్ట్రానికి చెందిన కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతుల్ని ఎంతగానో అలరించాయి.

ఘనంగా అభయాంజనేయ స్వామి తీర్థం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలం నడింపల్లిలో శనివారం అభయాంజనేయ స్వామి తీర్థాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే స్వామి వారిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

4న అమ్మవారి మహోత్సవం

మునగపాక: మండల కేంద్రం మునగపాకలో వచ్చేనెల 4న గౌరీ పరమేశ్వరుల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు ఉత్సవకమిటీ చైర్మన్ పెంటకోట ఆదినారాయణ తెలిపారు. వచ్చేనెల 1వ తేదీ సాయంత్రం గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు నిర్వహించనున్నట్టు చెప్పారు.